
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఏ రంగంలో రాణిస్తారో ఆ రంగాన్ని ఎంచుకోండి




**నెల్లూరు రూరల్, మే 6, ప్రభాతవార్త** మీకు ఏ రంగం ఇష్టమో ఆ రంగంలో రాణించడానికి, సానుకూల దృక్పథంతో నిరంతరం కృషి చేస్తే ప్రతి ఒక్కరూ విజయ తీరాలకు చేరువు అవుతారని నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులతో కాలేజి క్యాంపస్‌లో సోమవారం జరిగిన పరిచయ కార్యక్రమంలో ఆ సంస్థల చైర్మన్ వంకి పెంచలయ్యతో కలిసి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. విజయసాయి రెడ్డి పలు అంశాలపై ప్రసంగించి తన భావాలను వారితో పంచుకున్నారు. పెనువేగంగా జరుగుతున్న ప్రపంచీకరణ కారణంగా విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఆ విధంగా తమ భవిష్యత్తును ప్లాన్ చేసుకోవాలన్నారు. మీ ఆలోచనలు, అభిరుచులకు తగినట్లుగా కెరీర్‌ను ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. గ్లోబలైజేషన్‌లో వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథం పెంపొందించేలా విద్యా సంస్థలు ఎప్పటికప్పుడు మార్పులకు శ్రీకారం చుట్టాలని అప్పుడే విద్యా సంస్థలకు మనుగడ సాధ్యం అన్నారు. మీకు ఏ రంగం ఇష్టమో ఏ విభాగంలో రాణించగలరో ఈ విద్యార్థి దశలోనే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థి తన విద్యాభ్యాసం పూర్తి చేసిన తరువాత తన కేరీర్‌లో ఎటువైపు వెళ్లాలి అన్నది ముందుడే సమస్య అని చెప్పారు. ముందుగానే ప్రణాళికతో మీకు ఇష్టమైన రంగంలో ఆశక్తి ఉంటే ఆ రంగాన్ని ఎంచుకోవాలన్నారుచదువులు పూర్తి అయ్యాక ఉద్యోగంకోసం కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంప్రూవ్ వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాధ్యమైనంత వరకు ఎక్కవ లాంగ్వేజెస్ నేర్చుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఉద్యోగం చేయడం ఇష్టం లేని వారు చిన్నపాటి స్టార్ట్ అప్ ప్రారంభించవచ్చు. లేకపోతే పెద్ద పారిశ్రామలను స్థాపించేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. బాల్యం అంతా నెల్లూరులో జరిగింది. నాకు సైన్సు అంటే ఇష్టం ఉన్నా కామర్స్ చది వానని, కాని ఎక్కడా నిరుత్సాహపడలేదు. తరువాత అదే నా కేరీర్ మలుపు తిప్పిందన్నారు. జగన్ ఈ ఐదేళ్ల కాలంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని, మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.

## జిల్లాలో సజావుగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ప్రక్రియ సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను, కేంద్రాలను సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల సంఘం ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఐదు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 2559 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధ మాధవన్, బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తదితరులు ఉన్నారు.

## 8వ తేదీ వరకు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు



**నెల్లూరు అర్బన్,మే6,ప్రభాతవార్త** : నెల్లూరు నగరంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించారు.సోమవారం విఆర్‌లా కళా శాల, డికె డబ్ల్యూ కళాశాలలో రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించి,అధికారుల కు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగు లందరూ ఈ నెల 8వ తేదీలోగా నియోజకవర్గ కేంద్రా ల్లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో తప్ప నిసరిగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## సంగం హైవేలో రోడ్డు ప్రమాదం ఎమ్మెల్యే పిఏ మృతి



సంగం మే 6 ప్రభాతవార్త సంగం జాతీయ రహదారిపై ఆగి వున్న లారీనీ ఢీకున్న సంఘటనలో ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పిఏ గాజుల ఫరూక్ మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి .విషయం తెలిసిన వెంటనే ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి దిగ్భ్రాంతికి గురైయ్యారు.ఈ సంఘటనతో ఆత్మకూరు నియోజకవర్గం లో వైసిపి నాయకులు పలువురు దిగ్భ్రాంతికి గురైయ్యారు. విషయం తెలిసిన వెంటనే సంగం ఎస్ఐ నాగార్జునరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తమ కుటుంబ ఆప్తమిత్రుడిని కోల్పోయామని కన్నీరు పెట్టిన మేకపాటి కుటుంబం



**ఉదయగిరి,మే6,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉగయగిరిలోని ఒక గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్న గాజుల ఫారుక్‌అలీ సోమవారం ఉదయం సంఘం వద్ద జరిగిన కారు ప్రమాదంలో మృతిచెందారు.మేకపాటి కుటుంబానికి అత్యంత సన్నిహితుడుగా ఉన్న ఈయన మరణవార్త ఉదయగిరిలో తీవ్ర విషాదాన్ని నింపింది.మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి,మేకపాటి విక్రమ్‌రెడ్డి ,మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,మేకపాటి అభినవ్‌రెడ్డి,పలువురు ఆయన భౌతిక దేహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మేకపాటి కుటుంబ సభ్యులు కన్నీట పర్యంతమౌవుతూ తన కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన ఆప్తమిత్రుడిని కోల్పోవడం జరిగింది.కుటుంబంలో ఒకరైన ఫారుక్ ఆలీ మా నుండి దూరం కావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.ఫారుక్‌అలీ కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ సందర్భంగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి కన్నీరు పెడుతూ తనను అత్యంత ఎక్కువగా బాధించిన సంఘటనలు తన కుమారుడు గౌతమ్‌రెడ్డి మరణం,మరళా ఇప్పుడు ఫారుక్ ఆలీ మరణం అని తెలిపారు.

## ఉదయగిరి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**ఉదయగిరి,మే6,ప్రభాతవార్త** ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించు కోవడానికి ఓటర్లు భారీగా తరలివచ్చారు.జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఓ టింగ్ సరళిని పర్యవేక్షించారు.అనం తరం ఆయన బ్యాలెట్ ఓటింగ్,స్ట్రాంగ్ రూమ్ గదులను పర్యవేక్షించి అధికారులకు తగు సూచనలు చేశారు.విపరీతమైన ఎండను సైతం లెక్కచేయని ఓటర్లు భారీ ఓటింగ్‌కు నియోజకవర్గం నుండి తరలిరావడం జరిగింది. రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్,రిటర్నింగ్ అధికారి నెహ్రూ బాబు,సిఐ గిరిబాబు,ఎస్సై కార్నిటి ఇంద్రసేనారెడ్డి,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మర్లపూడిలో టీడీపీలో భగ్గుమన్న విబేధాలు

### పార్టీ జెండాలు తగలబెట్టిన వైనం



**సైదాపురం, మే6, ప్రభాతవార్త** మండల పరిధిలోని మర్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య విబేధాలు రచ్చకెక్కాయి. దీంతో ఒక్కసారిగా వారి మధ్య విబేధాలు భగ్గుమనడంతో ఓ వర్గం స్థానిక రచ్చ సమీపంలో పార్టీ జెండాలను తగలబెట్టిన సంఘటన నెలకొంది. మర్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి. తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వరదబండి వెంకటేశ్వర్లు రెడ్డి ఎన్నో ఏళ్లుగా పార్టీల్లో ఉంటూ తనకంటూ ఒక వర్గాన్ని బలపరుచుకుని స్థానిక నాయకులను కలుపుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అదే విధంగా మరో నాయకుడు వరదబండి హరినాథరెడ్డి గతంలో పార్టీ కోసం పని చేసి కొంత కాలంగా దూరంగా ఉంటూ మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అయితే ఇటీవల హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన పిన్ను జనార్ధన్‌రెడ్డి ఆయనతో పాటు కొంత మంది నాయకులు వైసీపీని వీడి అనధికారికంగా టీడీపీలో పార్టీలో పని చేస్తున్నారు. అయితే ఈ రెండు వర్గాల్లో కొన్ని రోజులుగా బాహాబాహీగా పోటీ జరుగుతుంది. అయితే ఆదివారం వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మర్లపూడి గ్రామానికి వచ్చారు. దీంతో ఊరి మొదట్లోనే వరదబండి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి గజమాలతో ఆయనను సత్కరించారు. దీంతో కురుగొండ్ల రామకృష్ణ వెంటనే అతణ్ణి ప్రచార రథంపై ఎక్కించుకుని ఆ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వెంకటేశ్వర్లురెడ్డి పార్టీ కోసం పనిచేశాడని పొగడ్తలతో ముంచెత్తాడు. దీంతో మరో వర్గం అయిన హరి నాథ్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ తమను అవమానించారని ఆదివారం రాత్రి 11గంటల సమయంలో పార్టీ జెండాలను పీకేసి తగలబెట్టిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో తెలుగు తమ్ముళ్ళ మధ్య ఉన్న అంతర్గత విబేధాలు భయటపడ్డాయి. స్పందించిన పార్టీ నాయకులు ఇరువురి మధ్య అంతర్గత విభేధాలను రాజీ కుదిర్చేందుకు ఓ నాయకుడు సమక్షంలో అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ పలువురు నాయకులను పిలుపించుకుని వారి మధ్య ఉన్న విబేధాలను రాజీ చేసినట్లు సమాచారం. ఇదే పరిస్థితి మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్నట్లు తెలుస్తోంది. ఇలాగే పార్టీలో సమన్వయం లేకుండా సాగితే రానున్న ఎన్నికల్లో టీడీపీ ఓట్లు భారీ స్థాయిలో గల్లంతయ్యే అవకాశం ఉందని పలువురు పార్టీ అభిమానులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

# కరపత్రం ఆవిష్కరించిన విజయసాయిరెడ్డి



**నెల్లూరు రూరల్,మే 6,ప్రభాతవార్త** మన ఎమ్మార్పియస్,నవ్యాంధ్ర ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో వైయస్సార్సిపి పార్టీకి మద్దతుగా కరపత్రం ఆవిష్కరించారు.సోమవారం నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి,వైసీపీ జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి క్యాంప్ కార్యాలయంలో మన ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు మరియు సునీత గారి ఆధ్వర్యంలో వైసిపి పార్టీ కి మద్దతు గా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.పల్లాల శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మాదిగలకు ఎంతో మేలు చేసాడు.మా మాదిగ బిడ్డలకు ఇంగ్లీషు మీడియం తీసుకొనివచ్చి ట్యాబ్‌లు ఇచ్చి ఐక్యరాజ్యసమితిలో ఇంగ్లీషు మాట్లాడే యోగ్యతను మాకు కల్పించాడు.జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాలలో మాదిగల మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగిందన్నారు.ఊరికి వెలివేయబడ్డ మాదిగలు కు ఇంటి ముందరకే అందజేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు.అందుకే నెల్లూ రు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి కి,నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి,నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ కి ఓటు వేయమని మాదిగలకు ,మా దిగ ఉప కులాలకు వైసిపి పార్టీ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.నవ్యాంధ్రఎమ్మార్పియస్ స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆదూరు రత్నం మాట్లాడుతూ అభివృద్ధి,పరిపాలన,వికేంద్రీకరణ డిఆర్.బిఆర్ అంబెద్కర్ స్ఫూర్తితో వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముం దుకు తీసుకువెళ్ళుతున్నారని ఆయన కొనియా డా రు.వైయస్సార్సిపి పార్టీ మద్దతుగా 2024 జగ న్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి ని చూడడ మే మా లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొ న్న నాయకులు మన ఎమ్మార్పియస్ జిల్లా అధ్య క్షులు కాకులూరు శ్రీనివాసులు,జిల్లా గౌరాధ్యక్షుడు ముట్టూరు సుబ్రహ్మణ్యం నగర్ అధ్యక్షులు కాకులూరు శ్రీనివాసులు,జిల్లా గౌరాధ్యక్షుడు మాట్లూరు సుబ్రహ్మణ్యం,నగర్ అధ్యక్షులు ముట్లూరు శ్రీనివాసులు,దివ్యతేజ,రాజ,విక్టర్,పొదలకూరు మండల అధ్యక్షుడు తాళ్ళపాక ఏడుకొండ లు,నవ్యాంధ్ర ఎమ్మార్పియస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు పోలేపల్లి రమణారావు,నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఆదూరు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయి : వీపీఆర్



**ఉలవపాడు, మే6, ప్రభాతవార్త** గత ఐదు సంవత్సరాల్లో ఒక పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదని, అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థివేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉలవపాడు మండలంలోని వీరేపల్లి, కొల్లూరుపాడు, ఉలవపాడు, ఆత్మకూరు, కరేడు అలాగాయపాలెం, చాకిచెర్లలో కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా వీపీఆర్‌కు ఇంటూరికి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రచార రథంపై ఎక్కిన నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో స్థానికంగా కోలాహాలం నెలకొంది. ప్రచారం వీరేపల్లి, రాజుపాలెం, కొల్లూరుపాడు, ఉలవపాడు, ఆత్మకూరు, కరేడు అలగాయపాలెం మీదుగా చాకిచర్ల వరకు సాగింది. ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంత ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గత ఐదు సంవత్సరాలుగా ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. గ్రామాల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉందన్నారు. చంద్రబాబు వస్తేనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు వస్తాయని అన్నారు. యువత ఉద్యోగ అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని అన్నారు. ఈ వలసలను ఆపాలన్నా, గ్రామాలు బాగు పడాలన్నా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలని సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్ ప్రపంచ స్థాయిలో ఉందంటే అది చంద్రబాబునాయుడు ఫౌండేషన్ వల్లే సాధ్యమైందన్నారు. వైసీపీ నాయకులు గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఎవరూ భయపడొద్దని వచ్చేది మన ప్రభుత్వమేనన్నారు. ఉలవపాడు మామిడికి చాలా ప్రాధాన్యం ఉందని, ఈ ప్రాంతంలో ఒక పల్స్ పరిశ్రమలు తీసుకువస్తే స్థానికంగానే ఉపాధి లభిస్తుందని చెప్పారు. మన ప్రభుత్వం వస్తే ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇస్తారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని, అన్నదాతలకు ఏడాదికి 20 వేల ఆర్థిక సాయం అందిస్తారన్నారు. కాబట్టి ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావని, ఎంపీగా తనను తప్పకుండా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వీరేపల్లి ఎస్టీ కాలనీ, కే.రాజుపాలెంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో టీడీపీ నాయకురాలు ఉన్నం నళినిదేవి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బెల్లం కృష్ణమోహన్, పోలుబోయిన శ్రీనివాసులు, సుదర్శి శ్రీనివాసులు, ఎంపీటీస దార్ల యలమందమ్మ, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నన్నెబోయిన ప్రభావతమ్మ, మండల బీసీ సెల్ అధ్యక్షులు బోగుబోయిన యానాది , మండల తెలుగు యువత అధ్యక్షులు తొట్టంపూడి మాల్యాద్రి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల రమేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మోజెష్, పార్టీ సీనియర్ నాయకులు శ్యాంగోపాల్‌రెడ్డి, చెంచురామిరెడ్డి, మల్లవరపు సుబ్బారెడ్డి, జువ్విగుంట యలమంద, ఆత్మకూరు సర్పంచ్‌నాళం గోవిందమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు మోదుగుల గురవయ్య, అంచుపోగు వాసు, కన్నా ప్రసాద్, మిరియం మల్లిఖార్జున పార్టీ నాయకులు లక్కంరాజు నరేష్, ఆదినారాయణరాజు, సుధాకర్ వర్మ, మార్టూరి కోటేశ్వరరావు, వెద్రి శంకర్, అమరనేని రాములు, డాక్టర్ కరీం, ఎందేటి శ్రీనివాసులు, మిరియం భాస్కర్, చేతల భాస్కర్, చింతల సింగయ్య, మెట్టా శ్రీనివాసరెడ్డి కార్యకర్తలు హాజరయ్యారు.

# అవినీతి రహిత కోవూరు నియోజకవర్గంగా తీర్చుదిద్దుతా : ప్రశాంతిరెడ్డి



**కొడవలూరు మే 6 ప్రభాతవార్త :** అవినీతి రహిత కోవూరు నియోజకవర్గాని తీర్చుదిద్దుదుతా అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డితో సవాల్ చేస్తున్నానని అని కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పిలుపునిచ్చార. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడవలూరు మండలంలోని నార్త్‌రాజుపాలెం గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మిత్రపక్ష జనసేన, బీజేపీ స్థానిక నాయకులతో, కార్యకర్తలతో అమెకు ఘన స్వాగతం పలుకుతూ, గజ మాలలతో సత్కరిస్తూ ఎన్నికల ప్రచారం పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో అమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అయిన వెంటనే రాజుపాలెంలో రైల్వే గెట్ పై ప్రజలకు ఇబ్బంది లేకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపిస్తా అన్నారు. అంతేకాకుండా గ్రామాలలో ప్రతి ఒక్కరికి 3సెట్లు భూమిలో నాణ్యతమైన ఇల్ల నిర్మాణాలు చెయిస్తానని హామీ ఇచ్చారు, గ్రామ ప్రజలకు స్మశాన వాటికలకు మౌళిక సదుపాలయాలు చేస్తా నన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల ప్రభుత్వం అని వెల్లడించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించాల అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి అన్నారు. “ బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారింటీ ”లోని సంక్షేమ పథకాలను అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. అంతేకాక నియోజకవర్గంలో ఎక్కడకి వెళ్ళినా శవాలను పూడ్చి పెట్టేందుకు స్మశాన వాటికలు సరిగా లేవని గ్రామ ప్రజలు అవేదన చెందుతున్నారు అని, అంతేకాక త్రాగు నీరుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాక డ్రైనేజ్ సరిగా లేదన్నరు. ఒక్కొక్క చోట, వీది దీపాలు లేకుండా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. రాజకీయం అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలు తీర్చే విధంగా ఉండాలే తప్పా, ప్రజలను ఓటు కోసం ప్రజలను మోసగించ కూడదు అని పేర్కొన్నారు. ముఖ్యంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇఫ్‌కో సేజ్ పరిశ్రమలను మండలంలో తీసుకోచ్చి, తద్వారా నియోజకవర్గంలోని యువతీ, యువకులకు ఉద్యోగ అంకాశాలు కల్పించాలన్నది అయన కల అని అన్నారు. కాబట్టి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినిగా నన్ను గెలిపించాలని కోరారు. మీ ఓటును సైకిల్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరేంద్రరెడ్డి, ప్రవీణ్‌కుమార్, కరకటి మల్లికార్జున్ మాజీ జెడ్పీటీసి శ్రీధర్‌రెడ్డి, కోడూరు సుధాకర్‌రెడ్డి, యాల్లాయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, మిక్కిలింపేట గ్రామ సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, చెక్కా మధన్‌మోహన్, స్థానిక టీడీపీ మిత్ర పక్ష జనసేన, బీజేపీ నాయకులతో,కార్యకర్తలతో గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## దామిశెట్టి ముఖ్యఅనుచరుడు పురిణి శ్రీనివాసులురెడ్డి టిడిపిలో చేరిక



**కావలి, మే 6 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం సర్వాయపాళెం పంచాయతీకి చెందిన దామిశెట్టి శ్రీనివాసులనాయుడు ముఖ్యఅనుచరుడు పురిణి శ్రీనివాసులురెడ్డి, ఆత్మకూరి శ్రీనివాసులు, తదితరులు వైసిపిని వీడి టిడిపి పార్టీలో చేరారు. మొగిలిశెట్టి ఆనందరావు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారంతా టిడిపిలో చేరారు. ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి చేరిన వారందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైసిపి పెద్దలు ఎన్ని బెదిరింపులకు పాల్పడినా లెక్కచేయవద్దని కావ్య తెలిపారు. సైకిల్ స్పీడ్ చూసి వైసిపి నాయకులు ఒక్కసారిగా డీలా పడిపోయారన్నారు.

## టీం సేవియర్స్ ఆధ్వర్యంలో వంద మంది రక్తదానం



**కావలి, మే 6 ప్రభాతవార్త :** కావలి టీం సేవియర్స్ ఆధ్వర్యంలో కావలి రెడ్‌క్రాస్ లో వంద మంది రక్తదానం చేశారు. రక్తదాతల్ని రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ ప్రత్యేకంగా ప్రశంసించారు. టీం సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు యువతలో సామాజిక బాధ్యతను పురికొల్పుతూ రాష్ట్ర స్థాయిలో స్ఫూర్తిని నింపుతున్నారని డాక్టర్ బెజవాడ కొనియాడారు. వేసవికారణంగా రక్త కేంద్రాలలో రక్త నిల్వలు అడుగంటాయన్నారు. సకాలంలో రక్తం లభించక ప్రసవించే తల్లులు, తలస్సి మియా వ్యాధిగ్రస్తులైన బాలలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం టీం సేవియర్స్‌కు తెలపగా కేవలం నాలుగు రోజుల వ్యవధిలో వంద మందిని సమీకరించి రక్తదానం చేయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద రోగుల కొరకు దాదాపు 60 లక్షల రూపాయలు సామాజిక మాధ్యమాల ద్వారా క్రౌడ్ ఫండింగ్ చేసిన ఘనత కూడా టీం సేవియర్స్‌కు దక్కిందన్నారు. టీం సేవియర్స్, అభయం లాంటి స్వచ్ఛంద సంస్థలు కావలి పట్టణానికి గర్వకారణమన్నారు. ఈ శిబిరంలో 53వ సారి ప్రైవేట్ ఉపాధ్యాయుడు బొద్దు మాల్యాద్రి రక్తదానం చేశారు. ఆర్టీసి మెకానిక్ ఎ.శ్రీనివాసులు 30వ సారి రక్తదానం చేశారు. వారిని డాక్టర్ బెజవాడ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్, టీం సేవియర్స్ అధ్యక్షులు నల్లిపోగు ప్రణీత్, రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి



**వింజమూరు, మే6, ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వింజమూరు స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ వై.రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో ఆర్థిక లావాదేవీల అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ ఇంటర్నెట్ ఆధారంగా జరిగే వ్యక్తిగత, ఆర్థిక భద్రతా పరమైన నేరాలను సైబర్‌నేరాలంటారన్నారు. ఇంటర్నెట్ మాధ్యం ద్వారా వ్యక్తిగత గోప్యాన్ని భగ్నం చేయడం, బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడం, భద్రతకు ముప్పు కలిగించడం సైబర్ నేరగాళ్ళ లక్ష్యమన్నారు. ఈనేరాలు ప్రత్యక్షంగా కాకుండా ఆన్‌లైన్ ద్వారా సైబర్ క్షేత్రంలో జరుగుతాయన్నారు. వీరిని గుర్తించడం అత్యంత కష్టమన్నారు. కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేటప్పుడు ముందుగా ఒక్కరూపాయి పంపి అది ఖచ్చితమైన ఖాతాదారునికి చేరిందో లేదో నిర్ధారించుకొని తర్వాత మిగిలిన మొత్తాన్ని పంపాలన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మెసేజ్‌లు పెట్టి ఓటిపి పెట్టాలని అడిగితే చెప్పరాదన్నారు. బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నాం ఇకెవైసి చేయించాలని అని అడిగితే తమ ఖాతాదారులు సమాచారం ఇవ్వరాదన్నారు. బ్యాంక్ వద్దకు వచ్చి సమాచారం పొందాలన్నారు. ఖాతానెంబర్ కానీ, ఓటిపి కానీ, ఆధార్ నెంబర్‌కానీ చెప్పరాదన్నారు. అప్రమత్తతతోనే సైబర్ మోసగాళ్ళ ఆట కట్టించాలన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## సోమశిలలో వైసిపి ఎన్నికల ప్రచారం



**అనంతసాగరం, మే6, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల లో వైసిపి నాయకులు ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ ఊరిబిండి ప్రశాంతిరెడ్డి, పాపకన్ను నిరుపమారెడ్డిలు సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సోమశిల వైసిపి నాయకులు వారికి బాణాసంచామోతలతో, పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి వైఎస్ఆర్‌సిపి మానిఫెస్టోను , వైసిపి గత ఐదు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. జగనన్న ప్రభుత్వంలోనే న్రపజలు సుభిక్షంగా ఉంటారని మళ్ళీ మనమందరం రెండవసారి జగనన్న ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి నఅవసరం ఎంతైనా ఉందనా న్నరు. ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డికి, ఎంపి అభ్యర్ధి విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, బట్రెడ్డి పోలిరెడ్డి, గుండుబోయిన వెంకటరమణ, ఈశ్వరయ్య, ఎద్దల శ్రీనివాసులురెడ్డి , పెంచలరెడ్డి, రామిరెడ్డి, కృష్ణయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్ధులను గెలిపించాలి



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అసెంబ్లీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డిలను గెలిపించాలని కోరుతూ కోవూరు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి ఆరు సార్లు గెలిచినా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. సామాజిక సేవా తత్పరులైన వేమిరెడ్డి దంపతులకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## 2వ రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు 1180 మంది

**కావలి, మే 6 ప్రభాతవార్త :** కావలి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో రెండో రోజైన సోమవారం కావలి నియోజకవర్గంలోని 1180 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కావలి నియోజకవర్గ పరిధిలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి 2 వేల 933 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది. మొదటి రోజు ఆదివారం 870 మంది ఓటు వేశారు. దీంతో ఈ రెండు రోజులకు సంబంధించి 2 వేల 50 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 5,6,7 మూడు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జిల్లా పరిషత్‌లో జరుగుతుందని, 8వ తేది కావలి ఆర్డీవో కార్యాలయంలో ఓటు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించినట్లు కావలి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి శీనానాయక్ తెలిపారు.

## కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి సంబంధించి ఈ నెల 13వ తేది ఎన్నికల విధులు నిర్వహించే పీవోలు, ఏపీవోలు, ఓపీవోలకు స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రత్యేక ఓటర్ కేంద్రాలను ఎన్నికల అధికారి ఏర్పాటు చేశారు. ఈ ఓటింగ్ ప్రక్రియ ఈ నెల 8వ తేది వరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దీంతో పాటు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు కూడా ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సేధు మాధవన్, ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హాలు పరిశీలించారు. సోమవారం సాయంత్రానికి 1093 ఓట్లు పోల్ అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంగణంలో వైద్య సౌకర్యం, మంచినీటి సౌకర్యం కల్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, ఏఈఆర్‌వో, కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధుసూదన్‌రావు, రవికుమార్, ఉన్నారు.

## సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష



**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీ గెలుపుకు దోహదపడతాయని నల్లపరెడ్డి రాజేంద్రరెడ్డి తనయుడు నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి తిరిగి పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని మరలా ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జుబేర్‌బాషా, వైసీపీ నేతలు గయాజ్, భద్రు, దౌలత్, హసబ్, ముజీబ్, వాజిద్, తదితరులు ఉన్నారు.

## అమ్మానాన్నలను గెలిపించండి



**కోవూరు, మే 6 ప్రభాతవాం :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను గెలిపించాలని కోరుతూ వారి కుమార్తె వేమిరెడ్డి నీలిమారెడ్డికోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో, ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని పార్టీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే తమ తల్లిదండ్రులు జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాలకు వస్తున్న వారికి ప్రజలు సహకరిస్తే ఊహించని అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణయ్య, సుందరరామయ్య, జనార్థన్, సునీల్, నాగరాజు, తదితరులు ఉన్నారు. పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## రానున్న ఐదేళ్లలో మరింతగా సంక్షేమం,అభివృద్ధి నేహారెడ్డి



**నెల్లూరు రూరల్, మే 6, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పేద,బడుగు బాలహీన వర్గా ప్రజలు సంతృప్తితో ఉన్నారని,జనన్నే మళ్లీ గెలిపించుకుంటామని ప్రచారానికి వెళ్లిన మాతో స్వచ్ఛందంగా ముందుకొచ్చి చెబుతున్నారని వైయస్సార్సీపీ యువనేత,పార్టీ నెల్లూరు లోక్ సభ సభ్యులు,విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు.ఈ మేరకు సోమవారం నగరంలోని 39 డివిజన్లో పార్టీ డివిజన్ ఇంచార్జ్ మాణిక్యాల సునీల్,రాష్ట్ర జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ వావిలేటి ప్రసన్న,పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపిని గెలిపించుకోవడం ద్వారా రానున్న ఐదేళ్లలో ప్రజలకు మరింత సంక్షేమం,అభివృద్ధి అందిస్తారని అన్నారు.అలాగే నెల్లూరు అభివృద్ధికి తన తండ్రి విజయసాయిరెడ్డి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించారని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో అందులోని అంశాల తప్పక నెరవేరుస్తారని అన్నారు.ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ తన తండ్రి విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించాలని కోరారు.ప్రచారంలో పార్టీ స్థానిక నేతలు గౌరి,కమలేష్,రోహిత్, పద్మావతి,అనసూయమంమ,విజయమ్మ,సునిత,జిల్లా పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి,కర్తం జ్యోతి,పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షులు శశికళా రెడ్డి,మాధవి వర్మ,పార్టీ మహిళా నేతలు పిల్లా సుజాత,బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఈదూరు గాలులు, వడగళ్లతో వాన బీభత్సం

**ఉదయగిరి, మే6, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులు,వడగళ్లతో వాన బీభత్సం సృష్టించింది.మండే ఎండలను చల్లారుస్తూ కురిసిన ఈ వర్షానికి ఉదయగిరి వాసులు కొంత ఉపశమనం పొందారు.బలమైన ఈదురు గాలుల వలన మండలంలోని పలు గ్రామాల్లో చెట్లు నేలకొరిగాయి.కొందరి ఇళ్ల పై కప్పు రేకులు గాలి దాటికి తట్టుకోలేక ఎగిరిపోయి దాదాపు కిలోమీటర్ల దూరంలో పడటం జరిగింది.వర్షం కురిసే సమయానికి బయట ప్రజలు ఎవ్వరూ లేకపోవడంతో రేకులు ఎగిరిపోయేటప్పుడు ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదు.దాదాపు గంటపాటు కురిసిన వడగళ్ల వానను ప్రజలు సేదతీరడానికి ఉపయోగపడిందని స్థానికులు అన్నారు.మే 7వ తేదీ నుండి 9వ తేదీ మధ్యన రాష్ట్రంలో కొన్నిచోట్ల వర్షాలు కురుస్తాయని,వాతావరణ శాఖ ముందుగానే తెలియజేయడం జరిగింది.ఈదురు గాలులు,మెరుపులతో వేసవి కాలంలో కురిసే వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## అల్లూరులో నలుగురు వాలంటీర్లు రాజీనామా

**అల్లూరు, మే 6 ప్రభాతవార్త :** అల్లూరు మండలంలోని నలుగురు వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని నలుగురు వాలంటీర్లు తనకు రాజీనామా పత్రాలు అందించినట్లు అల్లూరు ఎంపిడివో జ్యోతి తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి





కోవూరు, మే 6 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గంలో ఓటర్లలో చైతన్యం తీసుకుని వచ్చి ఓటింగ్ శాతాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని ఆర్‌వో కార్యాలయ ప్రాంగణంలో సోమవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించే ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో తక్కువ ఓటింగ్ శాతం నమోదైన ప్రాంతాల్లో ఈ ప్రచార రథం ద్వారా ఓటు హక్కు ఆవశ్యకత, వినియోగంపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 12వ తేది వరకు ఈ ప్రచార రథం ఆయా ప్రాంతాల్లో ప్రచారం చేస్తాయన్నారు. ఈ ప్రచార రథంలో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ఓటింగ్ తేది, ఓటు వినియోగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.బుచ్చి మున్సిపల్ కమిషనర్ రమణబాబు, కోవూరు ఏఈఆర్‌వో తహసీల్దార్ విజయశ్రీ, స్వీప్ నోడల్ అధికారి, పీవీ రత్నం, ఎస్సై రంగనాథ్ గౌడ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఏపీఎం రవిశంకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఇంటూరి, వేమిరెడ్డి గెలుపు కోసం వాసవి నగర్‌లో ప్రచారం



**కందుకూరు, మే6, ప్రభాతవార్త :** తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి కందుకూరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం వాసవి నగర్‌లో సోమవారం తెలుగుదేశం, బీజేపీ, జనసేన అభ్యర్థులు ఇంటింటికి ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జీ ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అన్నారు. కూటమితోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని హరిబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ నగర కోశాధికారి కొత్తూరు సుధాకరరావు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాధుల రాఘవయ్య, పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాద్‌రావు, జిల్లా బాధ్యులు కొమ్మి నరసింహారావు, బీజేపీ సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, నవ్వులూరి రాజేష్; బుర్రా కోటేశ్వరరావు ,అమలనాధుని మాల్యాఇ, నాయుడు వేముల సుబ్బారావు, చిన్ని పాండు రంగయ్య, డాల్టా సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా లక్ష్మీ నారాయణ, కోట కిషోర్, కోటా నరసింహం ,బొగ్గవరపు నరసింహ, నూకల సుబ్బారావు, మురారిశెట్టి సుధీర్ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు

## ఫ్యూజ్ ఆఫ్ కాల్‌ని సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త – వైద్యం :** నగరంలో ప్రాంతాలవారీగా ఫ్యూజ్ ఆఫ్ కాల్‌ని సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఇంజనీర్‌ని సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్‌లో నెల్లూరు టౌన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నగర పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సౌలభ్యం కోసం అందుబాటులో 12 ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీసులు ఉన్నాయని తెలిపారు. నగరంలోని డివవిజన్లలో ఏవైనా విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ప్రజలు ఫోన్ చేయవల్సిన ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్లు ఏరియాల వారిగా తెలియజేస్తున్నామని అని తెలిపారు. ఏకె నగర్ సెక్షన్ 9490615250 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు, ఆటో నగర్, టీచర్స్ కాలనీ, జ్యోతి నగర్, త్యాగరాజనగర్, వేదాయపాలెం గేట్ రోడ్డు, వెంకట్ రెడ్డి నగర్, చైతన్యపురి కాలనీ, వుడ్ కాంప్లెక్స్, డ్రైవర్స్ కాలనీ, విక్రమ్ నగర్, పోలీస్ కాలనీ, రెవెన్యూ కాలనీ, గాయత్రి నగర్, న్యూ మిలిటరీ కాలనీ, చైతన్యపురి కాలనీ, సావిత్రి నగర్, గాయత్రి నగర్, చంద్రమౌళి నగర్, టైలర్స్ కాలనీ, ఎన్జీవో కాలనీ, పోస్టల్ కాలనీ, బివి నగర్ సెక్షన్ 9491044672 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు, బివి నగర్, ఆర్టివో ఆఫీస్ ఏరియా, రాజు కాంప్లెక్స్, కళ్యాణ్ నగర్, అశోక్ నగర్, ఉమారెడ్డి గుంట, వసంతోపు, రవీంద్ర నగర్, మాగుంట లేఔట్, లెక్చరర్స్ కాలనీ, కింగ్ స్కోర్ ఏవెన్యూ, స్టీల్ ఫ్యాక్టరీ సెంటర్, పడారుపల్లి, సుందరయ్య కాలనీ, చలపతి నగర్, మారుతి లే అవుట్, ఆటో నగర్ కాలనీ, మాస్టర్స్ కాలనీ, బాబు జగ్జీవన్ రావు కాలనీ, ఓల్డ్ వేదాయపాలెం, జనశక్తి నగర్, సప్తగిరి లేఔట్, స్నేహ నగర్, గంగోత్రి నగర్, నక్కలగుంట, సంఘమిత్ర స్కూల్ ఏరియా, బిజేపి ఆఫీస్ సెంటర్, నందనం కాలనీ, కావేరీ ఏవెన్యూ బ్యాంక్ కాలనీ, అనగుంట, ప్రసాద్ రెవెన్యూ, ఇండస్ట్రియల్ ఎస్టేట్ సెక్షన్ 9490615251 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు, గౌతమ్ నగర్, సూర్య ప్రకాష్ కాలనీ, నేతాజీ నగర్, న్యూ ఎస్‌బిఐ కాలనీ, రామచంద్ర మిషన్, లేక్వ్యూ కాలనీ, ప్రగతి నగర్, జడ్పి కాలనీ, పద్మావతి సెంటర్, బట్వాడిపాలెం, జెవిఆర్ కాలనీ, సుజాతమ్మ కాలనీ, కొండాయపాలెం గేట్, దర్గామిట్ట పోలీస్ స్టేషన్, అంబేడ్కర్ నగర్, డిఈఓ ఆఫీస్, బెజవాడ ఓబుల్ రెడ్డి నగర్, ఎంజిబి మాల్, ధర్మానందపురం, శివాజి నగర్, ఎన్‌సిసి కాలనీ, ఎన్‌బిటి కాలనీ, డైకస్ రోడ్డు సెంటర్, వెంగళరావు నగర్, ఇందిరా గాంధీ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, చాణక్య పురి, వీఎంఆర్ నగర్, ఆర్‌సిఆర్ నగర్, ఎవికె ఎస్టేట్, టౌన్ హాల్ సెక్షన్ 9440832324 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు, పొగతోట, వీఆర్‌సి సెంటర్, కాపు వీధి, బసోట హోటల్ ఏరియా, ఆర్‌కెటి పెట్రోల్ బంక్ ఏరియా, ఏబీఎన్ కాంపౌండ్, ఆరవ స్ట్రీట్, నాగుల మిట్ట, తిక్కన భవన్, బృందావనం, కాకర్ల వారి వీధి, మండలపాల వీధి, లస్సి సెంటర్, ముతురాజు వారి వీధి, గడ్డం వారి వీధి, జొన్నలగడ్డ వారి వీధి, దేవి రెడ్డి వారి వీధి, ఆనంవారి వీధి, మధుర స్వీట్స్ ఏరియా, కనకమహల్ సెంటర్, నర్తకి సెంటర్, ట్రంకు రోడ్డు, సండే మార్కెట్, మంగళవీధి, యడ్ల వారి వీధి, రాయాజీ వీధి, దండువారి వీధి, కాంప్లెక్స్ రోడ్డు, సండే మార్కెట్, మంగళవీధి, యడ్ల వారి వీధి, రాయాజీ వీధి, దండువారి వీధి, కాంప్లెక్స్ రోడ్, వహబ్ పేట, జూబ్లీ హాస్పిటల్ రోడ్డు, కెవిఆర్ నగర్, పిఎల్ రావు డాక్టర్ వీధి, ఏసి వెజిటేబుల్ మార్కెట్, దండయుధ పురం, క్లాక్ టవర్, లీలామహల్ రోడ్, చాకలి వీధి, హరనాధ్ పురం సెక్షన్ 9490615258 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు, ఇస్కాన్ సిటీ, ఓవెల్ స్కూల్ ఏరియా, ఐటిబి బ్యాంక్, గోమతి నగర్, మినీ బైపాస్ రోడ్, రామలింగాపురం, ముత్యాల పాలెం, గోమతి నగర్, సర్వేపల్లి కాలువ కట్ట, హరనాధ్ పురం, గోమతి నగర్, బ్యాంక్ కాలనీ, అరవింద్ నగర్ ఎక్స్‌టెన్షన్, ముత్తుకూరు రోడ్డు, వెలగశెట్టి సంఘం, అపోలో హాస్పిటల్, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ , సాక్షి పేపర్, సాయి మెట్రో సిటీ, మెడికవర్ హాస్పిటల్, ముత్తుకూరు రోడ్డు, శ్రామిక నగర్, పినాకిని ఏవెన్యూ, మధురానగర్, యూకో నగర్, పీఎస్ఆర్ కళ్యాన మండపం, భారత్ పెట్రోల్ బంక్, స్టోన్ హౌస్ పేట సెక్షన్ 8332987174 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు, లక్ష్మి పురం, సాలి వీధి, అరుణాచలం వీధి, పప్పుల వీధి, వైటి నాయుడు వీధి, మౌల సాహెబ్ వీధి, బర్మాసాలగుంట, తడికల బజార్, విజయ గోపాలపురం, అరుంధతి పాలెం, ఆర్ఎస్ఆర్ హై స్కూల్, కెఎస్‌సి కాలేజ్, సత్యనారాయణపురం, సిజి రోడ్, ఓల్డ్ చెక్ పోస్ట్ వివర్స్ కాలనీ, జీనిగల వారి వీధి, సిజి రోడ్, సిఆర్‌పి డొంక, మసీదు సెంటర్, రామ్ నగర్, ఏసి నగర్, బీజీ కాలనీ, ఏసి స్టాచ్యూ, రేబాల వీధి, స్టోన్ హౌస్ పేట, శివాజి కాలనీ, కన్యకా పరమేశ్వరి టెంపుల్, ఉస్మాన్ సాబ్ పేట, ఎన్‌డిఆర్ లేఔట్, శివాలయం స్ట్రీట్, సెక్షన్ 9490615256 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు, నవా పేట, బంగ్లా తోట, కుమ్మరి వారి వీధి, ప్రశాంతి నగర్, అయ్యప్ప గారి తోట, కిసాన్ నగర్, శ్రీనివాసపురం, జెడ్‌హెచ్ నగర్, డాక్టర్స్ కాలనీ, సెక్షన్ 9490615257 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు లక్ష్మీ నగర్, గీతాంజలి స్కూల్, రాంజీ నగర్, జగదీష్ నగర్, రిజిస్టర్ ఆఫీస్ వీధి, బాలాజీ నగర్, ఏసి నగర్, గౌడ హాస్టల్ సెంటల్, అయోధ్య నగర్, చిల్డ్రన్ పార్క్ రోడ్, రామాలయం వీధి, హెచ్‌పి గ్యాస్ గోడౌన్ ఐఎల్ రెడ్డి అపార్ట్మెంట్, మారుతి నగర్, మల్లెమ్మ తోట, బలిజపాలెం, పాత మిట్ట పాలెం, రాజీవ్ గాంధీ కాలనీ, ఎల్లంవారి దిన్నె, పద్మావతి గ్రీన్ సిటీ, మసీదు సెంటర్, రామ్మూర్తి నగర్, జెమ్స్ గార్డెన్, శ్రీనివాస అగ్రహారం, గుర్రాల మడుగు సంగం, ఆదిత్య నగర్, పుట్ట వీధి, రాంజీ నగర్, లక్కీ బోర్డ్ సెంటర్, ఎన్‌టిఆర్ నగర్, సరస్వతి నగర్, ఎస్‌విజిఎస్ కాలేజ్, సెక్షన్ 7382600106 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు వెంకటేశ్వరపురం, జనార్ధన్ రెడ్డి కాలనీ, గాంధీ గిరిజన కాలనీ, భగత్ సింగ్ కాలనీ, అల్లిపురం, సెక్షన్ 9490611544 ఈ సెక్షన్ కు సంబంధించిన ప్రాంతాలు మూలపేట, కొండ దిబ్బకోనేటి మిట్ట, బ్రాహ్మణ వీధి, శివాలయం వీధి, అలంకార్ సెంటర్, రాజుగారి వీధి, పోలీస్ క్వార్టర్స్, ఫతేఖాన్ పేట, టెక్కేమిట్ట, ఆచారి వీధి, పోస్ట్ ఆఫీస్ రోడ్, రాం నగర్, వేమాల చెట్టు బావి, రామయ్య బడి, బట్వాడి పాలెం, సెక్షన్ 9490615253 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు మనుమసిద్ధి నగర్, పరమేశ్వరి నగర్, ఇరుకాలమ్మ సంఘం, రాజీవ్ గృహకల్ప, పుత్త ఎస్టేట్స్, శివగిరి కాలనీ, పోర్లు కట్ట, రాజేంద్రనగర్, సంతపేట, కుక్కలగుంట, బొగ్గుల వీధి, మునుముడి బస్టాండ్, సుబేదారి పేట, కపాడిపాలెం, రైల్వే ఫీడర్స్ రోడ్డు, రంగనాయకులు పేట, కామాక్షి నగర్, ఆనకట్ట రోడ్డు, కుక్కల గుంట, సవరాల వీధి, కొరడ వీధి, కామాటి వీధి, గిడ్డంగి వీధి, వాకర్స్ రోడ్, సెక్షన్ 8333900474 ఈ సెక్షన్‌కు సంబంధించిన ప్రాంతాలు జెండా వీధి, ఖుద్దుస్ నగర్, మన్సూర్ నగర్, గడిసి వీధి, డైకస్ రోడ్, పిఎన్ఎం స్కూల్, విగ్నేశ్వర పురం, బొందుల వీధి. ఏ ఏరియాకు సంబందించిన వినియోగదారులైన ఎపిఎస్‌పిడిసిఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయవచ్చని, వాట్సప్ నెంబర్ 9133331912 కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పైన తెలిపిన అన్ని నెంబర్‌లు కూడా 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మీ కరెంట్ బిల్లులో క్రింద భాగన సంబంధిత ఏఈ ఫోన్ నెంబర్ కూడా ఉంటుందని అత్యవసరం అయితే ఏఈ నెంబర్‌కు ఫోన్ చేసి తెలుపవచ్చని తెలియజేసారు.

## బిట్రగుంటలో రైల్వే పరంగా పూర్వవైభవాన్ని తీసుకొస్తాం



**బిట్రగుంట, మే 6 ప్రభాతవార్త :** బిట్రగుంటలో రైల్వే పరంగా పూర్వవైభవాన్ని తీసుకొచ్చి నిరుపయోగంగా వున్న వందలాది ఎకరాల స్థలాలలో పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని కావలి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి చెప్పారు. బోగోలు పంచాయతీలో సోమవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బేతనీయపేట, రాజవీధి, యాదవపాళెం, కుమ్మరివీధి, దళితవాడలు, బృందావనం, చెంచులక్ష్మీపురం ప్రాంతాలలో రోడ్‌షోలు నిర్వహించారు.ఈ సందర్బం గా కావ్య మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు రాబోతున్నాయని దీంతో ఈ ప్రాంతంలో రైల్వే పరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ పంచాయతీలో పలు ప్రాంతాలలో తాగునీటి కొరత తీవ్రంగా వుందని రహదారులు సైతం గుంతలమయంగా తయారైందని దుయ్యబట్టారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో సహజ వనరులను దోపిడీ చేయడం తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిట్రగుంటలో 144 ఎల్సి గేటు వద్ద ఫైవోవర్‌బ్రిడ్జి నిర్మాణం, కుమ్మరిగేటు వద్ద బాక్స్‌టైప్ నిర్మాణం చేపట్టి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి హయాంలో మంజూరైన సమ్మర స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేయలేక తాగునీటిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, నెల్లూరు ఎంపి అభ్యర్ధి సౌమ్యుడు,దానశీలి అయిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారంలో దారి పొడవునా ఘనస్వాగతం పలకడంతో పాటు హారతులు పట్టి విజయం తిలకం దిద్దారు. ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు,పార్టీనేతలు బోగిరి యోహాన్,గనిపినేనినాగరాజు,కుంచాల తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతుల్ని ఆశీర్వదించండి



**బుచ్చి మే 6 ప్రభాతవార్త :** దాతృత్వానికి నిర్వచనం చెప్పే టిడిపి ఉమ్మడి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి విజయం చేకూర్చాలని జనసేన మండల పార్టీ అద్యక్షులు మాదవ్ కోరారు. బిజెపి నాయకులు రామిశెట్టి మోహన్‌బాబు, కాసా శ్రీనివాసులు, టిడిపి నాయకులు బండ్ల కొండయ్య పలువురు నాయకులతో కలిసి వారు పలువార్డులలో వారు పర్యటించిన సందర్భంగా మాట్లాడుతు చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సూపర్‌సిక్స్ లాంటి పధకాలు అమలు అవుతాయని చెప్పారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చెంచుగానిపాళెంలో వైసిపి నుండి టిడిపిలో చేరిక



**కావలి రూరల్, మే 6 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం చెంచుగానిపాళెం టిడిపి నాయకులు దద్దాల ప్రభాకర్, దద్దాల వెంకటస్వామి, దద్దాల రామకృష్ణ, దద్దాల వెంకట కృష్ణల ఆధ్వర్యంలో సోమవారం ఆ గ్రామ వైసిపి నాయకులు దద్దాల అచ్చయ్య, దద్దాల యానాది, దద్దాల మల్లికార్జున, పోసిన వెంకట రమణయ్య, దద్దాల రాజాలు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరారు. కావలి నియోజకవర్గ ఎన్డీఎ కూటమి టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో వారు టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు. వీరందరికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా వుంటానని కావ్య తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని నారా చంద్రబాబునాయుడుకు కానుకగా ఇస్తామని తెలిపారు. చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటామని తెలిపారు.

## కావలి నియోజకవర్గంలో పేదలు, పెత్తందార్ల మధ్య పోరాటం



**కావలి రూరల్, మే 6 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో కావలి నియోజకవర్గంలో పేదలకు, పెత్తందార్లకు మధ్య పోరాటం జరుగుతుందని ఈ పోరాటంలో పేద ప్రజల పక్షాన తానే గెలుపొంది ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి తీరుతానని కావలి అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్ధి పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి పట్టణంలోని ఆయన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్దంగా వున్నారని తెలిపారు. వైసిపి, ఎన్డీఎ కూటమి పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బిసిల పట్ల చిన్నచూపుచూస్తూ అహంకారం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. తాను స్వతంత్ర అభ్యర్ధిగా గెలిచి వస్తానని నారా చంద్రబాబునాయుడుకు చెప్పడం జరిగిందన్నారు. తన నామినేషన్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారని తెలిపారు. కావలి చరిత్రలో ఎన్నడూ లేనంతగా అల్లూరులో జరిగిన రోడ్‌షోలో ప్రజలు స్వచ్ఛందంగా హాజరయ్యారని తెలిపారు. గెలిస్తే న్యాయం చేస్తా, ఓడితే సాయం చేస్తా అనేది నా నినాదమని తెలిపారు. తాను రూపొందించిన సొంత మేనిఫెస్టోను అమలు చేయలేకపోతే ప్రతి ఓటరు తనపై క్రిమినల్ కేసు పెట్టేందుకు వీలు వుండే విధంగా బాండ్ తయారు చేస్తున్నానని తెలిపారు. వైసిపి, ఎన్డీఎ అభ్యర్దులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డిలు ఇద్దరు ఇద్దరేనని తెలిపారు. ఒకాయన కావలిని పది సంవత్సరాలు దోచేస్తే ఇంకొక ఆయన దోచుకునేందుకు సిద్దంగా వున్నారని దుయ్యబట్టారు. ఇద్దరు రెడ్లు కలిసి కావలిని దోచుకొని దాచుకోవడమే కాకుండా తనపై అసత్య ప్రచారాలు సాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఇద్దరు కలిసి మద్యం కొనుగోలు చేసి ఒకే చోట డంప్ చేస్తున్నారని ఆరోపించారు. మరో నాలుగు రోజుల్లో ఇద్దరు రెడ్లను ప్రజలు తరిమికొట్టేందుకు సిద్దంగా వున్నారన్నారు. ఈ సంగ్రామంలో ప్రజలు తనను గెలిపించి తీరుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పంగా వెంగళ్‌రెడ్డి, టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన మార్కొండేయపురం యువత




**కావలి రూరల్, మే 6 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం మార్కొండేయపురం యువత సోమవారం జనసేన నాయకులు సూరిపోగు రాజేష్, అగస్టిన్ చొరవతో గుడిపల్లి వెంకయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. కావలి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ వీరందరికి జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరికి సముచిత స్థానం కల్పించి అండగా వుంటానని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత పవన్‌కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. యువత భవిష్యత్ కోసం పెట్టిన పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో కావలి నియోజకవర్గ ఎన్డీఎ టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యువత, మనందరి మీదవుందని తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శిగా పోలయ్య ఎన్నిక



**సైదాపురం, మే6, ప్రభాతవార్త :** సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య ఎన్నికయ్యారు. సైదాపురంలో సోమవారం జరిగిన సమావేశంలో తనను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్ధిక వ్యవస్థ కుప్పకూలిపోయే స్థితికి వచ్చిన మోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నాడని, జాతి, కులం, మతం పేరుతో ఘర్షణలు సృష్టించి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ, ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటు పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. సీపీఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తరుపున పోరాడుతామని తెలిపారు.

## యలమంచిపాడు పంచాయితీకి చెందిన పలువురు టిడిపిలోకి చేరిక



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త – వైద్యం :** కావలి నియోజకవర్గం పరిధిలోని దగదర్తి మండలం, యలమంచిపాడు పంచాయితీకి చెందిన శివనారాయణ, సోమశేఖర్‌లు టిడిపి రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర స్వగృహంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించాడు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య ఉన్నారు.

## ఆరోగ్య భీమా రూ. 25 లక్షలు



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం అధికారంలోకి రాగానే చంద్రబాబు రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఆరోగ్య భీమా 25 లక్షలు అందిస్తారని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. సోమవారం సిటీ నియోజకవర్గంలో గడపగడపకు ప్రచారంలో పొంగూరు రమాదేవి ప్రజాసేవకై నెల్లూరు నగరాన్ని భాగ్యనగరంగా తీర్చిదిద్దేందుకు, సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపి, ఎమ్మెల్యే, అభ్యర్థులుగా పోటీ చేస్తున్న విపిఆర్ నారాయణలను మీ ఇంటి బిడ్డల ఆశీర్వదించాలని నగరంలోని 51వ డివిజన్ కపాడిపాలెం, కనీస హాస్పిటల్, ఆరవ డివిజన్ పప్పుల వీధి పార్క్ సెంటర్, పలు ప్రాంతాలలో నేడు మాజీ మంత్రి నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొంగూరు నారాయణ సోదరివల్లి, ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేసారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నారాయణ, విపిఆర్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా రమాదేవి మీడియాతో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతి కోసమే టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను చేర్చడం జరిగింది. గతంలో నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో క్రిస్టియన్‌ల కొరకు 5 ఎకరాల స్మశాన వాటిక, పేద ప్రజల కోసం రెండు కమ్యూనిటీ హాళ్లు, 5 మేజర్ కాలువలు, కల్వర్టులు, సిమెంట్ రోడ్లు, ఎల్‌ఇడి లైట్లు అని నారాయణనే మేము అడక్క ముందే చేశారని, నారాయణనే రావాలి, మా కోసం నగర అభివృద్ధి కోసం మేము గెలిపించుకుంటామని ప్రజలు భరోసాని వారి యొక్క నమ్మకాన్ని తెలియ జేస్తున్నారు. చంద్రన్న అధికారంలోకి రాగానే ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీలకు 50 ఏళ్ళకే పింఛన్ అందించనున్నారు. అలాగే ప్రతి పేదవాడి ఆరోగ్యానికి దేశంలోనే ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భీమా 25 లక్షలు, టిడిపి ప్రభుత్వం అందజేయనుంది. వచ్చే ప్రభుత్వంలో బలమైన స్థితిలో ఉండేందుకు, నెల్లూరు ఎంపిగా విపిఆర్‌ని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణని భారీ మెజారిటీతో గెలిపించాలని అందరినీ అభ్య ర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపు నేత కందుల శ్రీనివాసులు వైసిపిని వీడి టిడిపిలో చేరిక



**కావలి, మే 6 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని 7వ వార్డుకు చెందిన వైసిపి కాపు నేత కందుల శ్రీనివాసులు వైసిపి పార్టీకి గుడ్‌బై చెప్పారు. సోమవారం ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి ఆయనకుటిడిపికండువ కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోసముచిత స్థానంకల్పిస్తామని కావ్యహామీ ఇచ్చారు.

**కీలక నేతలు టిడిపిలో చేరికలు...** కావలి పట్టణం 6వ వార్డు వెంగాయగారిపాలెంకు చెందిన వైసిపి కీలక నాయకులు మాతిన శ్రీనివాసులు, ఉప్పాల వినోద్ వైసిపిని వీడి టిడిపిలో చేరారు. టిడిపి నాయకులు జంపాని ప్రసాద్, ఉప్పాల శ్రీనివాసులు, గుడిపల్లి శ్రీనుల ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఎన్డీఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెంగాయగారిపాలెం మరోసారి టిడిపికి అడ్డాగా నిలిచిందన్నారు. ఎన్నికలకు ముందు భారీ చేరికలతో తెలుగుతమ్ముళ్ళలో జోష్ నెలకొనిందన్నారు.

**సర్వాయపాళెం పంచాయతీలో వైసిపి వీడి టిడిపిలో చేరిన నేతలు...**
కావలి రూరల్ మండలం సర్వాయపాళెం పంచాయతీ మాతినవారిపాళెంకు చెందిన వైసిపి ముఖ్యనేత సందు రాములు, తదితరులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. కావలి రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు ఆధ్వర్యంలో సోమవారం రాములు టిడిపిలో చేరారు. ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి వారికి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడిపల్లి నారయ్య, ఎంపిటిసి జంపాని శీనయ్య, గుడిపల్లి నారాయణ, తుళ్ళూరు వెంకట రమణయ్య, మన్యం తిరుపతి, సందు వెంకయ్య, కోరా పొట్టయ్య, పైండి తిరుపతి, పైండి కాంతారావు, సందు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన విజయన్

**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త – వైద్యం :** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి. విజయన్ నగరంలోని పోలింగ్ కేంద్రాలకు నిరంతరం విద్యుత్ సరఫరాకు తీసుకుంటున్న చర్యలపై సోమవారం తనిఖీలు నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతున్న ఫెసిటిలేషన్ కేంద్రాలను సందర్శించారు. డీకే డబ్ల్యూ కళాశాల, విఆర్ లా కాలేజ్‌కి వెళ్లి విద్యుత్ సరఫరా పై సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరాకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఉమ్మడి జిల్లాలలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు నిరంతర సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఆదేశించడం జరిగిందని తెలిపారు. నెల్లూరు నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## అన్నవరంలో వైసిపి ఇంటింట ప్రచారం

**జలదంకి, మే6, ప్రభాతవార్త :** అన్నవ రంలో సోమవారం వైసిపి ఇంటింట ప్రచారం నిర్వహించిం ది. మండల పార్టీ కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, నాయకులు సురే వెంకట శేషారెడ్డి, నరసారెడ్డి, దామెర్ల దేవదాసు, గుమ్మిడి రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు బారీగ వెంటరాగ పాలవల్లి ముందుకు సాగారు. కార్యకర్తల నినాదా లతో గ్రామ వీధు లు మార్మో గాయి, ఇంటింటికి వెళ్ళి వైకాపా ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గూర్చి వివరించారు. కరపత్రాలను పంపిణీచే శారు. మరోమారు జగన్‌మో హన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగ చేసుకోవలసిన అవశ్యకతను గూర్చి వివరించారు. ఎంపిగ విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎగ మేకపాటి రాజగోపాల రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.



**Format C-1**
**FOR POLITICAL PARTY TO PUBLISH IN WEB SITE, NEWS PAPERS, TV**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

As per the judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011. (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **MEKAPATI RAJA GOPAL REDDY**
2-23 A, Bramhanapalli, Marripadu Mandal,
SPSR Nellore District.

Name of the Political Party : **YUVAJANA SRAMIK RYTHU CONGRESS (YSRCP)**
Name of the Election : **APLA, 123-UDAYAGIRI**
Name of the State : **ANDHRA PRADESH.**

I, **MEKAPATI RAJA GOPAL REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Cr.No. | Sec of Law | Police Station | Present Status |
|---|---|---|---|---|
| 1. | Cr No. 51/2015 Dated 13-04-2015 | Under Section 304 (A) IPC | Dagadarthi Police Station SPSR Nellore District | The Matter pertains to an accidental death (Electric Shock) of a daily wage laborer hired by Prasad. Prasad was a Subcontractor to M/s VDB Projects. A Police case was registered against Prasad (A-1) and Mr. Prabhakar Reddy, Site Manager, VDB Projects. (A-2) The police initially filed Charge Sheet aginst A1 and A2 under 304 (A) IPC in CC No. 499 of 2015 In 2017 VDB Projects Pvt Ltd. Represented by Mekapati Rajagopal Reddy was impleaded as A3 in CC 104 of 2017 The matter is being Contested. |
| 2. | Cr No. 184/2012 | Under Section 420, 452, 506 & Section 34 of IPC | II Town Police Station Nellore | This case is based on a private complaint filedby Mr. K.V Santh Kumar Reddy Under section 190 of Cr. P.C Read with 420, 452, 506 & Section 34 of IPC seeking to refer his complaint filed to the police authorities for investigation U/Sec 156 (3) of Cr. PC and deal with accused according to law for the offences punishable U/sec 420. The police in their report have stated that the subject matter of the complaint is civil dispute in nature and also time bared. The complainant filed protest petitions Vide CF No.1318/2014 The case taken cognizance by Hon'ble IInd AJFMC at Nellore Vide CC No.95/2016 and Renumbered vide New CC No.49/2018 after being transferred to Hon'ble Judge, Spl. Court for Trial of cases relating to Elected MP's and MLA's A Squash petition has been filed U/Sec 482 of High Court of Judicature at Hyderabad for the state of Telangana and the state of Andhra Pradesh vide Crl.M.P. No.6197/2017 in Crl.M.P No. 6082/2017 and the Hon'ble court stayed the matter and the case is pending before Hon'ble High court of Andhra Pradesh. |
| 3. | Cr No. 0289/2018 | Under Section of 482, 420 of IPC | Puttenahalli Police Station, Bengaluru, Karnataka | The matter relates to contractual disputes between M/s VDB Projects and Zabulon Athisayam. A private complaint was filed by Mr Zabulon Athisyan under section of 420 of the IPC. M/s VDB Projects Pvt Ltd approached highcourt of Karnataka and filed CRLP.3389/2019.The Hon'ble High court of Karnataka stayed the proceedings in Cr No 0289/2018. The matter is pending. |
| 4. | CC NI 10513/2022 | Under Section 138 and 142 of N.I. Act | VIII Metropolitan Magistrate Hyderabad | The matter relates to Payment through Cheques according to terms of Supply contract between K.Venkateswar Rao & Company and M/s VDB Projects Pvt Ltd. The allegation of petitioner are denied and the matter is being contested |
| 5. | CC 51385/ 2015 | Under Section 138 and 142 of N.I.Act | Judicial Magistrate of 1st Class, Kovur | The matter relates to Payment through Cheques according to terms of Civil contract between P.Krishna Reddy and M/s VDB Projects Pvt Ltd. The allegation of petitioner are denied and the matter is being contested. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. | Name of the court & Date (s) of orders | Description of Offences (s) & punishment imposed | Maximum punshment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

Sd./- **MEKAPATI RAJA GOPAL REDDY**
MLA CONTESTING CANDIDATE, UDAYAGIRI -123
SPSR NELLORE DISTRICT.

## వైసిపి తీర్ధం పుచ్చుకున్న జనసేన యువకులు



**బుచ్చి మే 6 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాళెం పంచాయితీ పరిదిలోని పోలినాయుడు చెరువులోజనసేన యువకులు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పార్టీలో చేరిన వారందరికి పార్టీలో సముచిత స్దానం ఉంటుందని అన్నారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కోడూరు మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, విజిలెన్స్ కమీటి సభ్యురాలు బట్టా ప్రవల్లిక, బట్టా విల్సన్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, చిరమణ సురేష్, శ్రీనివాసులురెడ్డి, ఇలియాజ్, పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## చంద్రబాబు నాయుడికి ఓటు వేస్తే ఇబ్బందులు తప్పవు



**బుచ్చి మే 6 ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడు వల్లనే పెన్షనర్లకు అవస్దలు వచ్చాయని. చంద్రబాబునాయుడికి ఓటు వేస్తేఇబ్బందులు తప్పవని వైసిపి నాయకులు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కో ఆప్షన్‌మెంబర్ దస్తగిరి విమర్శించారు. శాంతినగర్‌లో పర్యటించిన సందర్బంగా వారు మాట్లాడుతు నిమ్మగడ్డ రమేష్ ఎన్నికల కమీషనకు ఫిర్యాదు చేయడం వల్ల, వాలింటర్లు ఆగిపోవడం వల్ల అవ్వాతాతలకు రావల్సిన పెన్షన్లు ఆగిపోయాయని ప్రస్తుతం వారు నానా అవస్దలు పడుతున్నారని అన్నారు. వైసిపి హాయంలో వాలింటర్లు పెన్షన్ ఇంటికి వేకోజామున తీసుకొని వచ్చి ఇచ్చేవారని ఆయన తెలిపారు. అవ్వాతాతలకు పెన్షన్ సక్రమంగా రావాలంటే మరోసారి వైసిపి అధికారంలోకి రావాలని అన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 6 వందల హామిలు ఇచ్చారని అందులో పది హామిలు కూడా నెరవేర్చలేదని అన్నారు. ప్రజలకు మంచి రోజులు రావాలంటే ఎంపి అభ్యర్ధి వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. వైసిపి నాయకులు తిరుమలరెడ్డి, షేక్ షబ్బీర్, షేక్.అన్వర్, మల్లి, షారు, అఖిల్, సాయిబాబా తదితరులు పాల్గోన్నారు.

## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం: కాకర్ల సురేష్



**వరికుంటపాడు,మే6,ప్రభాతవార్త :** తన పై నమ్మకం ఉంచి పార్టీలో చేరిన వారందరికి సముచితం కల్పిస్తా మనీ ఉదయగిరి నియోజ కవర్గ సమన్వయకర్త కాకర్ల సురేష్ అన్నా రు.సోమవారం దుత్తలూరు మండలం నం ది పాడు వద్ద జరిగిన కార్యక్రమములో వరికుంట పాడు మండలం రామాపురం, బోగ్యంవా రిప ల్లి,కొండా యపాళెం గ్రామాలల్లోని వైకాపా కార్యకర్తలు మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూ ధన్‌రావు,జెడ్పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర ఆధ్వర్యంలో 20 కుటుంబాలకు చెందిన వారికి టీడీపీ పార్టీ కండువాలు కప్పి కాకర్ల సురేష్ పార్టీలోకి ఆహ్వా నించారు.రామాపురం గ్రామానికి ఆరికొండ మల్లికార్జున, మేదసాని అంకబా బు,యాదగిరి మా ల్యాద్రి,చీర్లదిన్నే శేషగిరి,ఓబులాపురం మధు,పురుషోత్తం,కాడిబోయిన మధు,చైత న్య, ఆరికొండ మా ల్యాద్రి,మహేంద్ర,లక్ష్మినారాయణ ,బోగ్యంవారిపల్లి లో భోగ్యం శివ,కొండాయపాళెంలో కాలె ఏడుకొండలు తదితర కుటుంబాలకు చెందిన వారు తెలుగుదేశం తీర్థం తీసుకున్నారు.జరగనున్న ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ను,నెల్లూరు ఎంపి గా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లను గెలిపిం చుకుంటామనీ హామి ఇచ్చారు.ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ సేవ చేసేందుకే తాను రాజకీ యాల్లోకి వచ్చానని ,తనను నమ్మిన ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానన్నారు.ఈ కార్యక్రమములో మండల నేతలు గొడుగులూరి రామకృష్ణ,పోకా మహేష్,వేమూరి మధు,గుంటుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సుపరిపాలన జగనన్నతోనే సాధ్యం



**వింజమూరు,మే6,ప్రభాతవార్త :**వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరి పాలన జగనన్న పాలనలోనే జరిగిందని ఉదయగిరి వైఎస్‌కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగో పాల్‌రెడ్డి సతీమణి మేకపాటి శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని కొత్తూ రు ప్రాంతంలో స్థానిక నాయకులు తిప్పిరెడ్డి నారపరెడ్డి, గున్నం ప్రసాద్‌రెడ్డి, ఇతర నేతలతో కలసి ఇంటిం టా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రజల కలలను నిజం చేయడానికి ప్రజలందరూ జగనన్న కోసం సిద్ధం కావాలన్నారు. గడిచిన ఐదేళ్ళలో నవరత్నాల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ గొప్ప మనసున్న నాయకుడిగా జగనన్న నిలిచాడన్నారు. జగనన్న అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ కాపునేస్తం, ఇబిసి నేస్తం, వైఎస్ఆర్ సున్నా వడ్డీ, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫా , పేదలందరికీ ఇళ్ళు ఇలా ఎన్నో పథకాలను అర్హులందరికీ అందించారన్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తో సాధ్యమవుతుందన్నారు. ఈనెల 13న జరిగే ఎన్ని కల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని ఆదరించాలన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయ సా యిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజగోపాల్‌రెడ్డిలు పోటీ చేస్తున్నారన్నారు. వీరిద్దరి గెలుపు ఉదయగిరి నియోజ కవర్గ అభివృద్ధికి మలుపు అన్నారు. వింజమూరు పాతూరు చెరువుకు సోమశిల ఉత్తర కాలువ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటితో నింపుతామన్నారు. ఇప్పటికే 50కోట్ల రూపాయలతో ఎన్నికలకు ముందు ప్రతి పాదనలు పంపామన్నారు. వింజమూరును మున్సిపాల్టీగా మార్చి మౌళికసదుపాయాలు కల్పిస్తామన్నారు. ఉదయగిరిలో ప్రత్యేక రెవెన్యూ, పోలీస్ విభాగాలను ఏర్పాటు చేసి శాంతిభద్రతలను మెరుగుప ౕరు స్తామన్నారు. ఉదయగిరి దుర్గం మధ్యప్రాంతాన్ని పర్యాటక కారిడార్‌గా తీర్చిదిద్ది సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు చర్యలు చేపడతామన్నారు. వింజమూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసి యువతకు నాణ్యమైన సాంకేతిక విద్యతోపాటు నైపుణ్యాలను మెరుగుపరిచే అవకాశాలను కల్పిస్తామన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి ఈప్రాంతానికి మెరుగైన కనెక్టివిటీ చేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామన్నారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా , సోమశిల హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేసి తాగు, సాగునీరు అందిస్తామన్నారు. ఎన్నికల సమయంలో కొన్ని పార్టీలు వచ్చి తాము నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ప్రజలకు కల్లబొల్లిమాటలు చెప్పి ఎన్నికల అనంతరం కనిపించకుండా పోతారన్నారు. గడిచిన 40ఏళ్ళుగా ఉదయగిరి నియోజకవర్గం అంటేనే మేకపాటి కుటుంబమే నన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ రేవనూరి శ్రీనివాసులురెడ్డి, మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కర్నాటి రామిరెడ్డి, వై.వెంకటేశ్వర్‌రెడ్డి, అంకినపల్లి నర్సింహారెడ్డి, గోపిరెడ్డి రమణారెడ్డి, కొంకల వెంకటేశ్వర్లురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉప్పరపల్లి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత బీచ్‌పై అవగాహన



**ముత్తుకూరు,మే6,ప్రభాతవార్త :** ఆదాని ఫౌండేషన్ ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కృష్ణపట్నం బీచ్‌లో వాటర్ స్టాండ్ ఆప్ పేడ్లర్స్ ద్వారా కృష్ణపట్నం గ్రామాల్లో సముద్ర తీరంలో ప్లాస్టిక్ రహిత బీచ్ అవగాహన నిర్వహించడం జరిగింది.ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఓఓ రాజన్‌బాబు,సెక్యూరిటీ హెడ్ మేనేజర్ వెంకటేష్ భాస్కర్,ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్,మెరైన్ డిపార్ట్‌మెంట్ కలిసి కృష్ణపట్నం బీచ్‌లో 11మంది సభ్యులతో కూడిన టీమ్‌ను కృష్ణపట్నం గ్రామస్తులతో కలిసి ఏర్పాటు చేయడం జరిగింది.ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజె రావు మార్గదర్శకంలో ఆదాని ఫౌండేషన్ బృందం,ఆదాని కృష్ణపట్నం పోర్టు బృందం సముద్రపు నీటి స్టాండ్ ఆఫ్ పేడర్లలు ద్వారా ప్లాస్టిక్ రహిత బీచ్ ప్రచారాన్ని చేయడం గ్రామస్తులను భాగస్వామ్యం చేసింది.ఈ ప్రచారానికి మద్దతుగా కృష్ణపట్నం బీచ్‌ను శుభ్రం చేసిన ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.పాండిచ్చేరి బీచ్ నుండి మే1,2024న తెడ్డు పడవల ద్వారా సముద్రంలో ప్రయాణం సాగిస్తూ కృష్ణపట్నం చేరుకుంది.ఈ బృందం పాండిచ్చేరి ,తమిళనాడు,ఆంధ్రప్రదేశ్ 3రాష్ట్రాల మీదుగా 350కిలో మీటర్లుతెడ్డు పడవ సాగిస్తూ తీరప్రాంతాలు ప్లాస్టిక్ రహితంగా ఉండేందుకు ప్రచారం చేస్తున్నారు.భారతదేశంలోని బీచ్‌లను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు నిలిచినందుకు ప్లేడింగ్ టీమ్ లీడర్ సతీష్‌ను అభినందించారు.పోర్టు ప్రతినిధులు అభినందించారు.

## మహిళలకు దొంగ హామీలు ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు



**నెల్లూరు రూరల్, మే 6, ప్రభాతవార్త** మహిళలకు దొంగ హామీలు ఇచ్చి మోసం చేసిన దగాకోరు చంద్రబాబు నాయుడు అని నెల్లూరు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. వృద్దాప్యంలో ఇబ్బంది పడకూడదన్న మంచి ఉద్దేశంతో ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థను అడ్డుకొని కోర్టులో కేసులు వేసి మరి వృద్ధులకు అందే పింఛన్‌ను ఆపిన దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మే 13వ తేది జరగనున్న సాధారణ ఎన్నికల్లో ప్రజలందరూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న తనను నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్ షో ఎటువంటి హంగు ఆర్బాటం లేకుండా సూపర్ సక్సెస్ అయ్యింది. రూరల్ నియోజకవర్గంలోని 25వ డివిజన్ నెల్లూరులో సోమవారం సాయంత్రం వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధార్ధి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల రోడ్ షో కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా విచ్చేసిన బుజ బుజ నెల్లూరు ప్రజలతో ఆ ప్రాంతం అంతా కిక్కేసిపోయింది. అత్యధికంగా ఎన్నికల రోడ్ షోకి హాజరైన మహిళలతో బుజబుజ నెల్లూరు విధులన్నీ జనసంద్రంగా మరాయి. వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మోరథం పట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల రోడ్ షో కార్యక్రమానికి హాజరైన స్థానిక నెల్లూరు ప్రాంత ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందించారని చెప్పారు. నెల్లూరు ప్రాంతంలో అత్యధిక శాతం అభివృద్ధి పనులు తన హయాంలో జరిగాయని ఆ విషయాన్ని స్థానిక ప్రజలు గుర్తించుకోవాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. తాను 9 నెలల సమయంలో ఈ ప్రాంతంలోని చాలా వరకు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందని మిగిలిన కార్యక్రమాలను కూడా ఎన్నికల అనంతరం పూర్తి చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేసారు. ప్రశాంతమైన వాతావరణంలో అభివృద్ధి చేసే వ్యక్తి కావాలా? రౌడీయిజంతో దౌర్జన్యాలు ఆరాచకాలు చేసే వ్యక్తి కావాలా ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞాప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, వైవి రామిరెడ్డి, డివిజన్ ఇన్చార్జి షేక్ నవాబ్ జాన్, డివిజన్ పరిశీలకులు ఏఎంసి ఛైర్మన్ కోటేశ్వర రెడ్డి, స్థానికులు, నెల్లూరు వైసిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి మార్పు చేసి చూపిస్తా కాకర్ల సురేష్



**ఉదయగిరి(దుత్తలూరు),మే6,ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గంలో దుత్తలూరు మండలంలో గల వెం కటంపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ముందుగా వెంకటంపేట గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజ నేయ స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి పూజారులచేత ఆశీర్వాదాలు పొందారు .అ నంతరం వెంకటంపేట,పాపంపల్లి,బిసీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.భగభగమండే మండు టెండను సైతం లెక్కచేయకుండా తనకోసం వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే మార్పు తప్పనసరి అని అందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ అనే నన్ను,ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఒక్క అవకాశం కల్పిస్తే 5ఏళ్లలో మార్పు చేసి చూపిస్తానని అలా కాని పక్షంలో తర్వాత ఎన్నికల్లో తనను ఆదరించవద్దని ఆయన ప్రజలకు తెలిపారు. తెలుగుదేశం పార్టీనాయకులు ఒంటేలు గురవారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ఉంటా:ప్రశాంతి రెడ్డి



విడవలూరు,మే 6,ప్రభాతవార్త: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం అభివృద్ధి పథకాలను ప్రజల ముందుకు తీసుకురావాలంటే ఆయనకే సాధ్యమని కోవూరు ఉమ్మడి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు.సోమవారం రమాతీర్థం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.నాయకులు గజమాలతో సన్మానం చేసికోలాటం బ్యాండ్ మేడాల నడుమ ఆవుల వాసు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గౌడ సంఘ సంబంధించి సంక్షేమ పథకాలు,శాశ్వత గుర్తింపు కార్డులు,రైతులకు ధాన్యం ఎండించడం కోసబం ప్లాట్ఫారాలు,స్మశాన వాటికకఉ గ్రావెల్ రోడ్లు,సిమెంట్ రోడ్లు,బీచ్ కి వెళ్లి రోడ్డు,మచ్చ కారులకు అవసరమయ్యే పథకాలు టిడిపి ప్రభుత్వం రాగానే చెప్పిన విధంగా చేయడం జరుగుతుందని ఆమె తిలయజేశారు.నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని తామును అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్ రెడ్డి,బెజవాడ గోవర్ధన్ రెడ్డి,వంశీకృష్ణారెడ్డి,సత్తివోలు సత్యం రెడ్డి,చెమట వెంకటేశ్వర్లు,నాటూరు విజయ్ కుమార్,దూది విజయ రాఘవన్,బిజెపి నాయకులు కనుపర్తి నాగేంద్ర,ప్రసాద్,జనసేన పార్టీ కోవూరు నియోజకవర్గ నాయకులు గుడి హరి కుమార్ రెడ్డి,కమతం శ్రీనాథ్ యాదవ్,బి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పరిశీలించిన విజయసాయి రెడ్డి



నెల్లూరు రూరల్, మే 6, ప్రభాతవార్త నగరంలోని డికె డబ్ల్యూ కళాశాల నందు సాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఓటు హక్కు ఎంత ఎక్కువ మంది ఉపయోగించుకుంటే అంత ప్రజాస్వామ్యానికి మంచిది. అందరు ఓటు హక్కును ఉపయోగించుకోవాలని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రజాధరణ ఉంది అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో నైనా సాధారణ బ్యాలెట్‌లోనైనా వైసిపికి గతంలో కంటే అత్యధిక శాతం ఓట్లు నమోదు అవుతాయన్న విజయ సాయి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో రాజన్న క్యాంటిన్‌లను ఏర్పాటు చేసి, నిరుపేద ప్రజలకు చేరువవుతామన్నారు. మరోసారి తమకు గెలిపిస్తే అనాథ వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఆశ్రమాల ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని చెప్పారు. టిడిపి నగర అభ్యర్థి నారాయణ తరపున చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా ఉన్న విజయ భాస్కర్ రెడ్డి సోదరుడు పట్టాభిరామిరెడ్డి ఎలాంటి అనుమతులు లేకుండా బూత్‌లలోకి చొచ్చుకుని వెళ్లడం ఓటర్ల ప్రభావితం చేయడం ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఇది చట్టం విరుద్ధం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను రెండు రోజు పొడిగించడం మంచి పరిణామం అన్నారు.

## 33వ డివిజన్ నుండి 20 కుటుంబాలు వైసీపీలో చేరిక



**నెల్లూరు రూరల్,మే 6,ప్రభాతవార్త:** నియోజకవర్గం లోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి 20 కుటుంబాలు స్వచ్ఛందంగా చేరాయి.రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై సోమవారం వైసీపీలో చేరారు.పార్టీ సీని యర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్,రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి తదితరులు ఆధ్వర్యంలో 33వ డివిజన్ నేతాజీ నగర్లోని శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం ఆర్గనైజర్స్ ము త్తు,చిరంజీవి,కదిరేష్,కిరిణ్,మల్లి,ప్రశాంత్ తదితరులతో పాటు వారి మిత్రబృందం వైయస్సార్ కాంగ్రెస పార్టీలో చేరారు.రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి పార్టీలో చేరిన వారందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నాని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు.భవిష్యత్తులో వారందరికీ అన్ని విధాల సంపూర్ణ సహాయ సహకారాలు అందించి అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి వైవి రామిరెడ్డి 33వ డివిజన్ ఇన్చార్జిలు బెజవాడ మేఘనాథ్ సింగ్,అలగర ప్రభాకర్,అశోక్ దాస్,గాలి మేషే,33 వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రెండవరోజు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ



**నెల్లూరు కార్పొరేషన్,మే 6,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి 117-నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం,పార్లమెంట్ కు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా రెండవ రోజె ఓటు హక్కును డి.కె మహిళా కళాశాల యందు వినియోగించు కొంటు న్నారు.ఇందులో భాగంగా ఈ కాళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని అద నపు కమి షనర్ శర్మద,ఏ.ఆర్.ఓ దేవి కుమారి సోమవారం పర్యవేక్షిస్తున్నారు.ఎన్నికల విధులు నిర్వ హిస్తున్న సిబ్బందికి,పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే దానికి వచ్చిన ఉద్యోగులకు పై ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు అదనపు కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఇనాయతుల్లా,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా జీవిఎస్ శేఖర్ రెడ్డి



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదే శాలతో, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు, జీవిఎస్ శేఖర్ రెడ్డిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియ మిం చినట్లు సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం నుండి వెలువడిన ఓ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా వైద్యాధికారి ఆసుపత్రి తనిఖీ



మనుబోలు, మే6, ప్రభాతవార్త జిల్లా వైద్యాధి కారి డాక్టర్ పెంచలయ్య సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. జూన్ నెలలో కేంద్ర ఆరోగ్య శాఖకు సంబంధించిన బృందం ప్రభుత్వ, వైద్యశాలను తనిఖీ చేయనుండటంతో డాక్టర్ పెంచలయ్య ముందస్తుగా ఆసుపత్రికి వచ్చి రి కార్డులు జాగ్రత్తగా ఉంచుకోవాలని డాక్టర్ కే.పూజితకు సూచించారు. 108 అంబులెన్స్ ,ఏ రోజు ఎక్కడ రోగులకు సేవలు అందించింది, ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహించింది అనే రికార్డులను జాతీయ కేంద్ర ఆరోగ్య బృందానికి తనిఖీల్లో చూపించాలని డాక్టర్ పెంచలయ్య సూచించారు. జూన్ నెలలో వాళ్లు రాబోయే ముందు ముందస్తు సమాచారాన్ని ఇస్తామని డాక్టర్ పెంచలయ్య తెలిపారు.

## మొగిలిచర్లలో ఇంటూరి సమక్షంలో టీడీపీలోకి భారీగా చేరికలు



**కందుకూరు ,మే6, ప్రభాతవార్త** లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో వైసీపీకి ఆ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు షాక్ ఇచ్చారు. నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. నవులూరి రవీంద్ర, మార్నేని వెంకటేశ్వర్లు, ఓరుగంటి చిన్న అంకయ్య, వెన్నపూస చెన్నారెడ్డి, గద్దె లక్ష్మీ నారాయణ, వెన్నపూస కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పెద్దిరెడ్డి యనదాసరి జీవయ్య, నమ్మికంటి కొండయ్య, చొప్పర చిన్న కొండయ్య, ఓరుగంటి అంకయ్య, బాసం మోహన్‌రావు, పెదమాల కొండయ్య, పల్లపోతు అక్కయ్య, మామిళ్ళపల్లి మాల్యాద్రి, మాలకొండయ్య, శివరామయ్య, గోరంట్ల గోపాల్, షేక్ ఖాదర్, మార్నేని కొండలరావు, పాలేటి నరేంద్ర, పతకమూరి రామ్మూర్తి, ఎర్రగుంట్ల రామకృష్ణ, పతకమూరి మాలకొండయ్య, సురేష్, అరటిపల్లి నాని, వెన్నపూస చెన్నారెడ్డి, పోకూరి సుధాకర్, వేముల రామారావు, చొప్పర రాఘవులు, గోరంట్ల చిన్న నరసింహం, తదితరులు పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు స్వర్ణ చిన్న, పార్టీ నాయకులు అంగులూరి చిన్న కొండయ్య, నవులూరి చెంచు రామయ్య, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు పల్లపోతు వెంగళరావు, చుండూరి బ్రహ్మయ్య, బాసం వెంగయ్య, తిరుపాలు, ఆవుల మల్లిఖార్జున, మండల తెలుగు రైతు అధ్యక్షులు మద్దెల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసిన ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు



**నెల్లూరు రూరల్, మే 6, ప్రభాతవార్త** నెల్లూరు పార్లవమెంటరీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన కొప్పుల రాజు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పూర్తిగా యువతకే అంకితం అని కొప్పుల రాజు అన్నారు. కృష్ణపట్నం పోర్ట్ 2008లో సోనియాగాంధీ ద్వారా పిపిపి పద్ధతిలో నెల్లూరు జిల్లా యువతకు ఉద్యోగాలు కల్పించాలని గొప్ప ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రారంభిస్తే నేడు బిజెపి ప్రభుత్వం పూర్తిగా ఆదాని పాలు చేసిందని కొప్పుల రాజు అన్నారు. ఈ పోర్డు ద్వారా వనరుల దోపిడికి వాడుకుంటున్నారు తప్ప పోర్ట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులు ఎన్ని పోరాటాలు చేసినా జగన్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని కొప్పుల రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం రాగానే కృష్ణపట్నం పోర్టుకి పునర్వైభవం తీసుకొస్తామని తెలిపారు. చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌తో ఉద్యోగుల జాతర వచ్చేటట్లు చేస్తామని, కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని, పర్యాటక ప్రాంతంగా ఉదయగిరిని, ఆత్మకూరు ఇండస్ట్రియల్ జోన్‌లో పరిశ్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కోల్డ్ స్టోరేజ్‌తో పాటు ఫుడ్ ప్రోసెసింగ్, చిప్ ఆదారిత పరిశ్రమలు వల్ల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని, యువత వలసలను నిరోదధించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలు అభివృదద్ధికి ఈ ప్రాంత ప్రజలతో మమేకమై కార్యచరణ రూపొందిస్తామని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించగలరని డిసిసి అధ్యక్షుడు చేవూరి దేవ కుమార్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో రాజేష్ లిలోతియా శివాజీ రావు మోషే జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో గొంతుకోశారు ఎమ్మెల్యే



బుచ్చి మే 6 ప్రభాతవార అధికారంలో ఉన్న సమయంలో కొంతమంది మండలంలోని నాయకులు అనేక పనులు చేయించుకొని ఎన్నికల సమయంలో గొంతు కోసి టిడిపిలోకి వెళ్లి పోయారని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు.బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు, మినగల్లు గ్రామంలో జరిగిన రోడ్డు షోలో ఆయన మాట్లాడుతు పంచేడు గ్రామానికి సుమారు 15 కోట్ల రూపాయాలు సంక్షేమ అభివృద్ధి పనులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి సిఎం కావడం తథ్యమని,మరోసారి తాను ఎమ్మెల్యేగా గెలుస్తున్నాని ఆయన దీమా వ్యక్తం చేశారు. అవకాశ వాదరాజకీయాలు చేసే నాయకుల్ని దూ రంగా పెడతానని అన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలకు నిర్వచనం చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు ఎన్నికలు అయిపోయిన తరువాత అమలు చేయడని అన్నారు. గత ఎన్నికలలో తాను సిఎం అయిన వెంటనే బ్యాంకులలో ఉండే తాకట్టు నగలన్ని విడిపిస్తానని చెప్పి దానిని అసలు చేయలేదని విమర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి పంచేడు ప్రజలు ,మినగల్లు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇసకపాళెం గ్రామాలలో ఆయన పర్యటించారు. బుచ్చి నగరపాలక పంచాయితీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ,వైసిపి నాయకులు తుమ్మల ప్రసాద్‌రెడ్డి,మినగల్లు నాయకులు పిడుగు మధు, మండల పార్టీ అద్యక్షు లు చెర్లో సతీష్‌రెడ్డి, యర టపల్లి శివకుమార్‌రెడ్డి, విజిలెన్స్ కమీటి సభ్యురాలు బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్ చిరమణసురేష్, సూరా ప్రసాద్‌రెడ్డి,సూరా మురళీ, వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.